తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
19 ఆగస్టు 2025
Follow :





## శ్రీ కృష్ణాష్టమి శోభయాత్రలో
# విషాదం
## కరెంట్ షాక్ ఆరుగురు మృతి

- కుటుంబాల్లో తీరని శోకం, కన్నీటితో కాలనీ వాసులు
- అధికారుల నిర్లక్ష్యంపై బాధిత కుటుంబాల ఆందోళన
- సీఎం రేవంత్ దిగ్భ్రాంతి.. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా.. క్షతగాత్రులకు వైద్యసేవలపై హామీ
- ఘటనపై విచారణకు ఆదేశాలు: మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు

**ఉప్పల్, ఆగస్టు 18 (జనంసాక్షి):** గోఖలేనగర్‌లో జరిగిన హృదయవిదారక ఘటన మృతుల కుటుంబాల్లో తీరని వేదనను మిగిల్చింది. కృష్ణాష్టమి శోభాయాత్రలో పాల్గొన్న ఆరుగురు వ్యక్తులు విద్యుదాఘాతంతో అకాల మరణం పొందారు. ఈ ఘటన స్థానికులను శోకసముద్రంలో ముంచెత్తింది. మృతుల జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరుమున్నీరవుతున్నారు.

**సురేశ్ యాదవ్ కుటుంబంలో విషాదం**

సురేశ్ యాదవ్ (34) కుటుంబం ఈ ఘటనతో ➤ మిగతా 3లో..




## రుచి ఫుల్
# శుచి నిల్



### రుచితో ఊరిస్తున్న వీధి తినుబండారాలు
## వర్షాకాలంలో జాగ్రత్త...!

**కుత్బుల్లాపూర్ జులై 26 ( జనం సాక్షి)** వేడి వేడి మిర్చి బజ్జీలు, వడ, పానీ పూరీలు, చూడగానే నోరూరి స్తాయి. కానీ నిర్వాహకులు తీసుకుంటున్న శుచి ,శుభ్రత గురించి పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ముఖ్యంగా వర్షాకాలంలో అంటూ వ్యాధులు అధికంగా వ్యాప్తి చెంది అవకాశమున్న సమ యంలో కొనుగోలుదారులు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుం ది. నిర్వాహకులు వారి జీవనోపాధి కోసం వ్యాపారాలు చేస్తున్నప్పటికీ సుచీ శుభ్రత పాటించవలసిన అవసరం ఉంటుంది. రోడ్డుపైన నిర్వహిస్తున్న పలు వ్యాపారాలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా వివిధ రకాల తినుబండారాల బండ్లను మురికి కాలువల పక్కన, చెత్త కుప్పల పక్కన పెట్టుకొని వ్యాపారాలు చేస్తుండడంతో పలు అంటూ వ్యాధులు సోకే ప్రమాదం నెలకొంది. వాహనాల నుండి వెలుపడే కాలుష్యంతో పాటు, దుమ్ము ,దూళి తినుబండారాలపై పడి ప్రమాదకరంగా మారే అవకాశాలు ఉన్నా యి. చిరు వ్యాపారులకు నష్టం కలిగించాలని ఉద్దేశం తో కాకుండా ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని అధికారులు చర్యలు తీసుకో వాల్సిన అవసరమైతే ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చిరు వ్యాపారులకు శుచి శుభ్రతతో పాటు తీసుకోవ లసిన పలు జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా వర్షాకాలంలో దోమలు, ఈగలు అధికంగా ఉండే ప్రమాదం ఉన్నందున మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది.






## ప్రమాదాలకు నిలయంగా
# చిధ్రమైన రోడ్డు

**రాజేంద్రనగర్, ఆగస్టు 18 (జనంసాక్షి) :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఆనంది హెూమ్స్ లెగసి ఎదురుగా పయనీర్ ఎస్టేట్స్ వద్ద రహదారులు చిధ్రమైన రోడ్లు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. ఈ రహదా రుల వద్ద నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. గత కొన్ని రోజుల నుంచి వాహన దారులు అదుపుతప్పి పలుమార్లు గాయాల పాలయ్యారు. మున్సిపాలిటీ అధికారులు ఈ రహదారిపై నూతన రోడ్డు లేక తాత్కాలిక మరమ్మతులు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## కూకట్‌పల్లిలో 12 ఏళ్ల
# బాలిక దారుణహత్య

➤ మెయిన్‌లో..

### తెలంగాణ తొలి బహుజన చక్రవర్తి

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్




**ఉప్పల్ ఆగస్టు 18 (జనంసాక్షి):** చిల్కానగర్ డివిజన్లో బిసి రాష్ట్ర నాయకులు తెలంగాణ ఉద్యమకారులు నాయకులు నేర్ధం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ డివిజన్‌లోనీ ఆదర్శ నగర్ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న తొలి బహుజన చక్రవర్తి అని కొనియాడారు.

## దళితుడిపై మార్వాడిల దాడిని ఖండిస్తున్నాం

- తిరుపతి



**ఓయూ ఆగస్టు 18 (జనంసాక్షి):** మోండా మార్కెట్‌లో రోడ్డుపై పార్కింగ్ విష యంలో ఎస్.కె జలరి యజమాని, అతని అనుచరులు సాయికుమార్ అనే దళితుడిపై దాడి చేశారని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఖండిం చారు. ఈ దాడిని నిరసిస్తూ, తెలంగాణ వ్యాప్తంగా ఆగస్టు 22న బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ బంద్‌లో తెలంగాణ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నిరసనలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద మార్వాడి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు.

## ఉప్పల్ రామంతపూర్లో ఉద్రిక్తత



**ఉప్పల్ ఆగస్టు 18 (జనంసాక్షి):** ఉప్పల్లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. రామంతాపూర్ ప్రమాద స్థలానికి విద్యుత్ సీఎండీ చేరుకోవడంతో స్థానికులు అడ్డుకున్నారు. విద్యుత్శాఖ నిర్లక్ష్యంతో ప్రమాదం జరిగిందని నిరసన చేశారు. ర్యాలీకి యత్నించిన స్థానికులను పోలీసులు చెదరగొట్టారు. పోలీసులకు, స్థానికులకు వాగ్వాదం జరగటంతో రామంతాపూర్ మెయిన్ రోడ్డెపై స్థానికులు ధర్నా చేపట్టారు. రామంతాపూర్లో శ్రీ కృష్ణ రథానికి విద్యుత్ తీగలు తగిలి ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే.

## సీఎం పర్యటనను వ్యతిరేకించిన బీఆర్ఎస్వీ నాయకుల అరెస్ట్



**ఓయూ ఆగస్టు 18 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్రిక్తత నెలకొంది. ఈనెల 21న సీఎం రేవంత్ రెడ్డి రాకను ఖండించిన బీఆర్ఎస్వీ నా యకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. సీఎం రాకను వ్యతిరే కిస్తూ సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో ఈ అరెస్టులు జరిగాయి. అరెస్ట్ అయిన విద్యార్థులను ఓయూ పోలీసు స్టేషన్కు తరలించారు. పోలీసు లు కాంగ్రెస్ పార్టీకి ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు

**మూసాపేట్, ఆగస్టు 18 (జనంసాక్షి):** తెలంగాణ మట్టిలో పుట్టిన బహుజన వీరనాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 375వ జయంతి ఉత్సవాలు మూసాపేట్ జనతా నగర్‌లోని ఆయన విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని మూసాపేట్ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి రాచమల్ల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కార్పొరేటర్లు పండల సతీష్ గౌడ్, కొడిచెర్ల మహేందర్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్క పంటయ్య, పీసీసీ ఓబీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూము వినయ్ కుమార్, కూకట్పల్లి ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారు 12 మంది సైని కులతో ప్రారంభించి, 12 వేల మంది



సైన్యాన్ని ఏర్పాటు చేసి ఔరంగజేబుకు తెలంగాణ శౌర్యాన్ని చూపించారు. బహుజన సమాజానికి 'రాజ్యాధికారం సాధ్యమే' అని చూపించిన తొలి నాయకుడు ఆయనే. 350 ఏళ్ల క్రితమే గోల్కొండలో బహుజనుల రాజ్యాధికారాన్ని సాధించిన గొప్ప వీరుడు ఆయన" అని పేర్కొన్నారు.

**చరిత్రలో పాపన్న గౌడ్ స్థానం**

సర్దార్ పాపన్న గౌడ్ తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి. అగ్రవర్ణాల అధిపత్యాన్ని సవాలు చేస్తూ, బహుజన సమూహాలను ఒకే తాటిపైకి తెచ్చి ప్రజాస్వామ్య ధోరణితో పాలన సాగించిన తొలి నాయకుడిగా చరిత్ర చెబుతోంది. ఆయన శౌర్యం, నాయకత్వం వల్లే తెలంగాణలో బహుజనుల ఆత్మ గౌరవానికి బలమైన పునాది పడింది.

**నేటి బహుజన ఉద్యమాలకు ప్రేరణ**

నేటి సమాజంలో బహుజన సమానత్వం, సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ఉద్యమాలకు పాపన్న గౌడ్ ఆలోచనలు, త్యాగాలు మార్గదర్శకాలు. ఆయన కలలలోని "సమాన హక్కుల సమాజం" కోసం నేటి నాయకులు, యువత కృషి చేయాలని వేడుకలో పాల్గొన్నవారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి.సుభాష్ గౌడ్, గూడెపు నాగరాజు, సునీల్ కుమార్ యాదవ్, ఐలయ్య యాదవ్, సరూప గౌడ్, సరూప ముదిరాజ్, అలాగే మూసాపేట్ గౌడ సంఘానికి చెందిన రమేష్ గౌడ్, శంకర్ గౌడ్, పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు.

### డ్రగ్స్, ఆన్లైన్ గేమ్స్, సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల

# జోలికి వెళ్ళకండి మీ ప్రాణాల మీదకు తెచ్చుకోకండి

- బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి





**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18 (జనంసాక్షి):** డ్రగ్స్, ఆన్లైన్ గేమ్స్, సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యల జోలికి వెళ్ళకండి మీ ప్రాణాల మీదకు తెచ్చుకోకండన్ని బిఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మండలం ఉప్పరిగూడ గేట్ సమీపంలో గత రెండు రోజుల నుంచి బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో ఇబ్రహీం పట్నం నియోజకవర్గం లోని నాలుగు మండలలు, రెండు మున్సిపాలిటీల నుంచి 44 ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 950 విద్యార్థులు ఈ క్రీడా పోటీలలో పాల్గొన్నగా, వారికీ వాలీబాల్, కోకో, కబడ్డీ టోర్నమెంట్లను నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ... విద్యార్ధి దశ నుంచే డ్రగ్స్, ఆన్లైన్ గేమ్స్, సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యలు, మత్తు పానీయాల వంటి మహ్మారికి అలవాటు పడకుండా క్రీడల వైపు దృష్టిసారించి తమ భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా మల్చుకోవాలని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులలోని ప్రతిభను వెలికితియడానికే ఈ క్రీడా పోటీలు నిర్వహించమని అయన పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు కామాండో గా మారి డ్రగ్స్ అనే మహ్మరిని తరిమికొట్టాలని అన్నారు. అదేవిధంగా ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలో అత్యధికంగా ఇంజినీరింగ్ కళాశాల ఉండటంతో విద్యార్థులు డ్రగ్స్ కు బానిస అయ్యి తమ భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. యువత డ్రగ్స్, మాదక ద్రవ్యలు, సైబర్ క్రైమ్, ఆన్లైన్ గేమ్స్ వంటివి తరిమికోట్టి దేశాన్ని శాశ్యశామలం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం.. క్రీడా పోటీలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బాలురు విభాగంలో వాలీబాల్ లో మొదటి బహుమతి రంగాపూర్ గెలుపొందగా, కబడ్డీలో రాయపోల్ మొదటి బహుమతి గెలుపొందింది. కోకోలో చింతపట్ల గెలుపొందగా, బాలికల విభాగంలో కబడ్డీ లో ఇబ్రహీంపట్నం గెలిపొందింది. వాలీబాల్ లో యాచారం గెలుపొందగా, కోకోలో చింతపట్ల విద్యార్థులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సీఐ లు ఏడుకొండలు, వెంకట్ రెడ్డి, ఎస్ఐ సాయితేజ, హుమన్ రైట్స్ కమిషన్ ఉపాధ్యక్షుడు వెంకటేష్, వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిఇటిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి ఊరేగింపులో రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు మృతి

- రామంతపూర్‌లో తీవ్ర విషాదం
- మృతులకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా



**ఉప్పల్ ఆగస్టు 18 (జనంసాక్షి):** రామంతాపూర్ ఘనటలో మృతిచెదిన బాధితులకు ప్రభు త్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడిక్కకడే మృతిచెందగా.నాలుగు తీవ్రగాయాలతో చికిత్స పొందు తున్నారు. నాలుగురిలో చికిత్స పొందుతూ..ఒక వ్యక్తి మృతిచెందినట్లు వైద్యులు వెల్లడిం చారు.హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మరో ముగ్గురి పరిస్థితి కూడా విషమంగా ఉన్న ట్లు సమాచారం.మరోవైపు విషాద ఘటనకు విద్యుత్ శాఖదే కారణమని ఆరోపిస్తూ మృతుల బంధువులు ఆరోపణల.చేశారు రామంతాపూర్ విషాద ఘటన.మృతుల పేర్లు శ్రీకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, సురేష్, వికాస్, రాజేంద్రరెడ్డి, గణేష్.

## శిఖరం నిర్మాణ శంకుస్థాపన



**కూకట్ పల్లి, ఆగస్టు 18,(జనంసాక్షి):** కూకట్పల్లి దీనబంధు కాలనీలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి గోపుర నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం సోమవారం వేదమంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా జరిగింది. ప్రముఖ యాగ్నికుడు శ్రీహరి ఆచార్యులు పూజలు నిర్వహించారు. కాలనీ వాసులతో పాటు సంఘ నాయకులు మహేందర్ నాయక్, ఆవుల రాజు, గిరి, మోహన్ రావు, వెంకటేశ్వర శెట్టి, బాలు, వెంకటయ్య, గణేష్, బసవరాజు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక భక్తులు భారీగా హాజరై గోపుర నిర్మాణ ప్రారంభానికి ఆనందం వ్యక్తం చేస్తూ, ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు.

# శ్రీకృష్ణాష్టమి శోభాయాత్రలో విషాదం



తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. సంవత్సరంన్నర క్రితం పెళ్లైన సురేశ్‌కు ఐదు నెలల బిడ్డ ఉన్నాడు. శోభాయాత్రకు వెళ్లే ముందు బిడ్డతో ఆడుకుని, గేదెలకు గడ్డి వేసి వెళ్లిన సురేశ్ మళ్లీ తిరిగి రాలేదు. "గణేశ్ నవరాత్రులు, దుర్గా నవరాత్రులు, బోనాలు... ఏ ఉత్సవమైనా ముందుండేవాడు. ఇప్పుడు ఆ దిక్కు లేకుండా పోయింది," అంటూ ఆయన భార్య, కుటుంబ సభ్యులు కన్నీటితో విలపిస్తున్నారు. పాల వ్యాపారం చేసే సురేశ్ తండ్రి మరణించిన తర్వాత కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూ, కాలనీ ఉత్సవాల్లో చురుగ్గా పాల్గొనేవాడు.

**"చేతికందిన కొడుకును కోల్పోయాము"**

కృష్ణా యాదవ్ (21), స్థానికులు డైమండ్ అని పిలిచే యువకుడు, కుటుంబానికి ఏకైక సంతానం. ఇటీవల తన చెల్లెల వివాహాన్ని గ్రాండ్‌గా నిర్వహించి, లోన్ తీసుకుని కుటుంబ బాధ్యతలను నిర్వహించాడు. "అందరికోసం పనిచేసేవాడు. 24 ఏళ్లకే అతన్ని దేవుడు తీసుకున్నాడు," అంటూ కృష్ణా యాదవ్ తల్లిదండ్రులు, నాయనమ్మ శోకసంద్రంలో మునిగారు. డెకరేషన్ రంగంలో పనిచేస్తూ అందరితో కలుపుగోలుగా ఉండే కృష్ణా, తన చెల్లెల వివాహ ఆనందం ముగియకముందే ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయాడు.

**ముగ్గురు స్నేహితుల ఆకస్మిక మరణం**

శ్రీకాంత్ రెడ్డి (35), వికాస్ (39), రాజేందర్ రెడ్డి (48) లు శోభాయాత్ర ఆర్గనైజర్ రవీందర్ యాదవ్ స్నేహితులు. గత మూడేళ్లుగా ప్రతి సంవత్సరం శోభాయాత్రలో పాల్గొనే ఈ ముగ్గురు, ఈసారి చివరి వరకు ఉండి ఈ విషాద ఘటనలో చిక్కుకున్నారు. శ్రీకాంత్ రెడ్డికి ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. వృద్ధ తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత అతనిపై ఉండేది. "మా దిక్కు లేకుండా పోయింది," అంటూ శ్రీకాంత్ తల్లిదండ్రులు బాధపడుతున్నారు.

**రథం నెట్టే క్రమంలో దుర్ఘటన**

కృష్ణాష్టమి రథయాత్రలో రథాన్ని లాగుతున్న జీప్ చెడిపోవడంతో, యువకులు రథాన్ని చేత్తో నెట్టారు. ఈ క్రమంలో విద్యుత్ రాడ్‌కు తగిలి షాక్‌కు గురై ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. "మరో వంద మీటర్లు లాగితే రథాన్ని లోపలికి పెట్టేసేవాళ్లం. టాటా ఏస్ వచ్చినా, మేమే లాగుతామని ఉత్సాహంగా ముందుకు వెళ్లారు," అని స్థానికులు తెలిపారు. రాడ్స్ పట్టుకున్నవారందరూ షాక్‌కు గురై ఎగిరిపడ్డారని, సెకన్లలో ఈ ఘటన జరిగిపోయిందని వారు చెప్పారు.

**మృతుల వివరాలు**

ఈ ఘటనలో మృతిచెందిన వారు కృష్ణా అలియాస్ డైమండ్ యాదవ్ (21), ఓల్డ్ రామంతాపూర్, సురేశ్ యాదవ్ (34), ఓల్డ్ రామంతాపూర్, రుద్ర వికాస్ (39), హబ్సిగూడ, శ్రీకాంత్ రెడ్డి (35), రామంతాపూర్ శారదనగర్, రాజేందర్ రెడ్డి (48), హబ్సిగూడ రవీంద్రనాథ్ కాలనీ, ఈ విషాద ఘటన గోఖలేనగర్ కాలనీని శోకసముద్రంలో ముంచెత్తింది. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ, స్థానికులు, బంధుమిత్రులు కన్నీటితో కూడిన నివాళులు అర్పిస్తున్నారు.

**రామంతాపూర్ బాధితులకు ఎక్స్ గ్రేషియా**

**బాధిత కుటుంబాలను పరామర్శించి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు**

రామంతాపూర్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లుగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. రామంతాపూర్ లో కరెంట్ షాక్ ఘటనలో ఐదుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితులకు న్యాయం చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే మంత్రి శ్రీధర్ బాబు స్పందించి బాధిత కుటుంబాలను పరమేశ్వర్ రెడ్డి, బొంతు శ్రీదేవితో కలిసి పరామర్శించారు. ఈ మేరకు మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల ఎక్స్రేషియా ప్రభుత్వం తరుపున నుంచి ప్రకటించారు. ఈ ఘటనలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్ కు మంత్రి ఆదేశించారు. ఇదే కాకుండా ప్రమాదానికి కారణమైన విద్యుత్ తీగలను తక్షణమే తొలగించాలని సంబంధిత విభాగాల అధికారులకు సూచించారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి



**రాజేంద్రనగర్, ఆగస్టు 18 (జనంసాక్షి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం వరకు ప్రశాంత వాతావరణంలో జరిగాలా ప్రజలు పోలీసులకు సహకరించాలని అదనపు డిసిపి కె. శ్రీనివాస్, ఏసిపి శ్రీనివాసులు అన్నారు. సోమవారం సిఐ నరేందర్ మండపనిర్వాకులు, ఉత్సవ సమితి ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రి సమయంలో, నిమజ్జన సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, రోడ్ ఇంజనీరింగ్, విద్యుత్, భద్రతా చర్యలు, మండపాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వాలంటర్ల ఉనికి వంటి అన్ని అంశాలను వివరించారు. డీజేను ఖచ్చితంగా నిషేధించాలని అనుమతులు లేవని స్పష్టం చేశారు. నిర్వాహకులు రోడ్డు మరమ్మతులు, విద్యుత్ స్తంభాలు, వైర్ల సమస్యలు వంటి వాటిపై ఆయా అధికారుల దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు.

## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు



**బొంరాస్ పేట/ దుద్యాల,(జనం సాక్షి):** హైదరాబాద్లోని సెక్రటేరియట్‌లోని మంత్రి వాకిటి శ్రీహరిని ఆయన ఛాంబర్‌లో కొడం గల్, బొంరాస్‌పేట, దుద్యాల, దౌల్తాబాద్ మండలాలకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు కలిసి ముదిరాజులను బిసి-డి నుండి బిసి-ఏలోకి మార్చాలని వినతి పత్రం అందజేశారు.

## అల్వాల్‌లో ఘనంగా సర్దార్ పాపన్న జయంతి వేడుకలు



**అల్వాల్,ఆగస్ట్ 18(జనంసాక్షి):** బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన ప్రజా యోధుడు, సామాజిక సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేసిన స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి వేడుకలు అల్వాల్‌లో ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, వేమూరి సాయిరాం గౌడ్‌తో కలిసి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రజల జీవితాలను వెలుగులోకి తెచ్చే కృషి చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, కృష్ణ గౌడ్, లక్ష్మీకాంతరెడ్డి, సూర్య కిరణ్, రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు గౌడ్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఇక బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో కూడా పాపన్న గౌడ్ విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ సీనియర్ నాయకుడు మల్లికార్జున గౌడ్, కార్తీక్ గౌడ్, శ్రీనివాస్, లక్ష్మణ్, మహేందర్ రెడ్డి, అనిల్ యాదవ్, రవికిరణ్, ముయ్యి సుజాత, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ డివిజన్ పరిధిలో పెండింగ్ సమస్యలను పూర్తి చేయండి

## పిఎసి చైర్మన్ అరికెపూడి



**శేరిలింగంపల్లి, ఆగస్టు 18 (జనంసాక్షి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీ అవుట్‌లెట్ సమస్యను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ అధికారులను ఆదేశించారు. సోమవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, జలమండలి అధికారులు, కాలనీవాసులతో కలిసి సాయినగర్‌లో పర్యటించి సమస్యను పరిశీలించారు.

అవుట్‌లెట్ సరిగ్గా లేకపోవడం వల్ల నీరు ప్రవహించే ప్రాంతం కుంగిపోయి సమస్య తీవ్రమైందని ఆయన తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని జలమండలి, హైడ్రా, శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాలు సమన్వయంతో పనిచేసి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాలాల్లో చెత్తను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన ఆదేశించారు.

పెండిరగ్ రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమైన చోట కొత్త ప్రతిపాదనలు తీసుకొని, మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగానికి సూచించారు. ప్రజా సమస్యలపై అధికారులు నిర్లిప్తత వీడి, వెంటనే స్పందించాలని, నాలా విస్తరణ, వర్షపు నీటి కాలువలు, పైప్‌లైన్ సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించాలని కోరారు. యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందాలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం నారాయణ, మేనేజర్లు సునీత, శిరీష, వర్క్ ఇన్స్పెక్టర్ కిష్టప్ప, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సాయినగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి



**మొయినాబాద్, ఆగస్టు 18 (జనం సాక్షి):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని వార్డు కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగరవేయొద్దని ఆదేశాలు జారీ చేసిన కమిషనర్ ఖజా మొయిజుద్దీన్‌ను పదవి నుంచి తొలగించాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు కేఎస్ రత్నం డిమాండ్ చేశారు. ఈ నిర్ణయాన్ని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం అజీజ్ నగర్‌లోని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కమిషనర్ నియంతపాలన శైలిలో వ్యవహరిస్తూ జాతీయ జెండా ఎగరవేయడాన్ని నిషేధించడం దారుణమని రత్నం ఆరోపించారు. ఆయనను వెంటనే పదవి నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. కమిషనర్ కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో ఈ విషయమై మొయినాబాద్ డిప్యూటీ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ, అమ్మ ఆదర్శ పాఠశాలను పర్యవేక్షణ

**ఎంపీడీవో గ్యామా...**



**దోమ ఆగస్ట్ 18 జనం సాక్షి**

పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను మరియు అమ్మ ఆదర్శ పాఠశాలలో చేసిన స్లాబ్ రిపేరింగ్ చేసిన పనులను హెడ్మాస్టర్ నీ అడిగి తెలుసుకున్నారు, గ్రామపంచాయతీ నర్సరీ ని పర్యవేక్షించారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘుపతి రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి వెంకటయ్య పాల్గొన్నారు.

# బహుజన ఆత్మగౌరవ పోరాట యోధునికి ఘన నివాళి



**వికారాబాద్, ఆగస్టు 18 (జనం సాక్షి):** బహుజనుల ఆత్మగౌరవం, సమానత్వం కోసం రాజీలేని పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని వికారాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఐడీఓసీ సమావేశ హాలులో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్ గార్లతో కలిసి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1650లో జన్మించిన పాపన్న, భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసి, దళిత, బహుజన, మైనారిటీలతో కలిసి ప్రజారాజ్యం స్థాపించారని కలెక్టర్ తెలిపారు. కుల, మత వివక్ష లేని సమసమాజం కోసం ఆయన చేసిన పోరాటం ఆదర్శనీయమని, బడుగు బలహీన వర్గాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో డీఆర్ఓ మగ్గి లాల్, ఆర్డీఓ వాసుచంద్ర, బీసీ వెల్ఫేర్ అధికారి ఉపేందర్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు

### మొగల్ దౌర్జన్యాలను ఎదిరించిన వీరుడు

**భాకరం, నక్కలపల్లిలో ఘన నివాళి**

**మొయినాబాద్, ఆగస్టు 18 (జనం సాక్షి):** బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగల్ దౌర్జన్యాలను ఎదిరించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని మొయినాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. బీజేపీ ఓబీసీ చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షుడు ఎల్లిగని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో భాకరంలో, గౌడ సంఘం ఆధ్వర్యంలో నక్కలపల్లిలో జయంతి వేడుకలు జరిగాయి. వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, పాపన్న గౌడ్ మొగల్ దురాచారాలను నిలువరించిన తొలి బహుజన చక్రవర్తి అని కొనియాడారు. నాటి దొరల అరాచకాలను ఎదిరించిన ఆయన పోరాటం



యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు అంజయ్య గౌడ్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు నిరంజన్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.



### బహుజన విప్లవ వీరుడికి నివాళి

**యువత ఆశయ సాధన కోసం ముందుకు సాగాలి**

**శామీర్‌పేట, ఆగస్టు 18 (జనం సాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని శామీర్‌పేటలో గౌడ సంఘం, కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొగల్ దౌర్జన్యాలను ఎదిరించి, గోల్కొండ కోటపై జెండా ఎగురవేసి బహుజన రాజ్యం స్థాపించిన గొప్ప వీరుడని నాయకులు కొనియాడారు. యువత ఆయన ఆశయాలను సాధించేందుకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బత్తిని కృష్ణ గౌడ్, దూడల రాంచందర్ గౌడ్, జి. శేఖర్ గౌడ్, దూడల వెంకటేష్ గౌడ్, టి. శేఖర్ గౌడ్, దేశం మురళి గౌడ్, ఎ. నరేష్ గౌడ్, డి. సత్యస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



### సామాజిక విప్లవకారుడికి నివాళి

**యాదవ నగర్‌లో ఘన వేడుకలు**

**మల్కాజిగిరి, ఆగస్టు 18 (జనం సాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని మల్కాజిగిరి యాదవ నగర్‌లో గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తిని నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు వీకే మహేష్, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సునీత రామయాదవ్ పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక బహుజన విప్లవకారుడిగా, పోరాట యోధుడిగా పాపన్న గౌడ్ చరిత్రలో నిలిచారని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో వాసగోని శ్రీనివాస్ గౌడ్, చింతల మల్లేష్ గౌడ్, పిఎన్ కృష్ణ గౌడ్, జీడీ సత్యనారాయణ, సాయి వెంకటేష్ గౌడ్, కరుణం గోపి, వగ్గు చంద్రశేఖర రావు, జీనికుంట్ల రమేష్ గౌడ్, కాసర్ల నాగరాజు, పిట్టల భాస్కర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



### సంస్కరణల యోధునికి నివాళి

**కుతుబుల్లాపూర్‌లో ఘన వేడుకలు**

**నిజాంపేట, ఆగస్టు 18 (జనం సాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ సభ్యుడు ఎల్ నర్సింగ్ గౌడ్ పాపన్న చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ, పేద, పీడిత వర్గాల సంక్షేమం కోసం, నీటిపారుదల రంగంలో సంస్కరణలు తీసుకొచ్చిన పాపన్న గౌడ్ చరిత్ర ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆసియా ఖండంలో గొప్ప వీరుడిగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో ఎల్ బిక్షపతి గౌడ్, టీ పాండు గౌడ్, బి. లింగం గౌడ్, ఎల్ సుధాకర్ గౌడ్, బి నర్సింగ్ గౌడ్, ఏ. ఎల్లయ్య గౌడ్, ఈ. శ్రీనివాస్ గౌడ్, ఏ. శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

### సామాజిక న్యాయ యోధునికి నివాళి

**తాండూరు, (జనం సాక్షి):** కుల, మత, జాతి విభేదాలు లేని సమాజం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని తాండూరులో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి వినాయక చౌక్‌లోని పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 17వ శతాబ్దంలో అగ్రకుల ఆధిపత్యాన్ని ఎదిరించి, సామాజిక న్యాయం కోసం స్వీయ సైన్యంతో బహుజన రాజ్యం స్థాపించిన పాపన్న, మహాత్మా జ్యోతిబా పూలే కంటే ముందే



సంస్కరణలు చేపట్టిన విప్లవకారుడని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో కరణం పురుషోత్తం రావు, ప్రసాద్ గౌడ్, నారాయణ గౌడ్, గడ్డలి రవీందర్, కేశవ్ రావు, బిర్కెట్ రఘు, భగవాన్, శివానంద్ మడపతి, సిద్ధూ అయ్యా, ఆనంద్ గౌడ్ పాల్గొన్నారు.

### బహుజన సింహం పాపన్న గౌడ్‌కి ఘన నివాళి

**షిర్డీ సాయినగర్‌లో వేడుకలు**



**హయత్‌నగర్, ఆగస్టు 18 (జనం సాక్షి):** మన్సూరాబాద్ డివిజన్‌లోని షిర్డీ సాయినగర్ (వీరన్నగుట్ట)లో గౌడ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పులుసు రవి గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రవి గౌడ్ మాట్లాడుతూ, నిజాం నవాబుల అగ్రవర్ణ దోపిడీ వ్యవస్థపై తిరుగుబాటు చేసిన పాపన్న, బహుజన సింహంగా నిలిచారని అన్నారు. 12 మందితో గెరిల్లా సైన్యాన్ని ప్రారంభించి, 12,000 మందితో గోల్కొండ కోటను స్వాధీనం చేసుకొని బహుజన రాజ్యం స్థాపించారని తెలిపారు. కులవృత్తులకు పన్నులు రద్దు చేసి, పేదలకు సంపద పంచిన ఆయన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేకేఎల్ గౌడ్, జంగయ్య గౌడ్, గట్టు నిరంజన్ గౌడ్, కాసుల బాలరాజు గౌడ్, మస్తాన్ గౌడ్, శ్రవణ్ గౌడ్, రాములు గౌడ్, అందె రాంబాబు, నర్సింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### బహుజన సమానత్వ యోధునికి నివాళి





**గోల్కొండ కోటను జయించిన వీరుడు**

**బొంరాస్‌పేట, దుద్యాల, ఆగస్టు 18 (జనం సాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని బొంరాస్‌పేట, దుద్యాలలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దుద్యాల మండలం చిల్ముల్ మైలారంలో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి, పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బొంరాస్‌పేట కొత్తూరులో కూడా నివాళులు అర్పించారు. గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ, శూన్యం నుంచి సునామీ సృష్టించి, గెరిల్లా యుద్ధ వ్యూహంతో 20 కోటలను, గోల్కొండ కోటను జయించి ఏడు నెలలు బహుజన రాజ్యం పాలించిన పాపన్న ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎల్లయ్య గౌడ్, నర్సింగు గౌడ్, సురేష్ గౌడ్, నారాయణ గౌడ్, వెంకటయ్య గౌడ్, ఆనంద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అశోక్ గౌడ్, దేవేందర్ గౌడ్, నవీన్ గౌడ్, సుబ్బు గౌడ్, చంద్రయ్య గౌడ్ పాల్గొన్నారు.



## శ్రీ వెండికొండ సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

రాజేంద్రనగర్,ఆగస్టు18(జనం సాక్షి)
శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని సిద్దుల గుట్ట శ్రీ వెండికొండ సిద్దేశ్వర స్వామి జాతర సందర్భంగా ఆలయంలో మహిమాన్విత శివలింగానికి ప్రత్యేక అభిషేకము పూజలను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిర్వహించారు. అనంతరం, ఆలయ పండితులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు పండితులు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శ్రీకాంత్ గౌడ్ , మాజీ సర్పంచ్ ఆర్. గణేష్ గుప్తా , మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దూదల వెంకటేష్ గౌడ్, మాజీ పిఎసిఎస్ చెర్మన్ మహేందర్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ గోపాల్ యాదవ్ ,చంద్ర రెడ్డి ,కౌన్సిలర్స్ సంజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీకి ఇండస్ వ్యాలీ స్కూల్ విద్యార్థుల ఘన నివాళులు



కొడంగల్, ఆగస్టు 18 (జనం సాక్షి): సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ఇండస్ వ్యాలీ స్కూల్ లో చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాలమూర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ., బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో కీలక పాత్ర పోషించిన జాతీయవాద నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్. 1897 జనవరి 23న ఒడిశాలో జన్మించారు. 'నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వాతంత్య్రం ఇస్తాను' అని యువతను ఉత్తేజపరిచి 'ఆజాద్ హింద్ ఫౌజ్' స్థాపించి బ్రిటిషర్లకు చుక్కలు చూపించారన్నారు. 1945 ఆగస్టు 18న సుభాష్ చంద్రబోస్ ప్రయాణిస్తున్న విమానం కుప్పకూలిపోయిందని, విమానం కూలిపోయినప్పటికీ ఆయన మరణం మాత్రం ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయిందని, భారత స్వాతంత్య్ర సమరంలో అలుపెరుగని పోరాటం చేసి, మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. అదేవిధంగా వరుస సెలవుల కారణంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి కార్యక్రమాన్ని సోమవారం జరుపుకున్నారు. కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం

జవహర్‌నగర్ ఆగస్టు 18: (జనంసాక్షి) : అంబేద్కర్ నగర్‌కు చెందిన మోరా అంజలి (18) అదృశ్యమైంది. ఆగస్టు 17న అక్క ఇంటికి వెళ్తానని చెప్పి వెళ్లి తిరిగి రాకపోవడంతో తల్లి భాగ్యలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒక అనుమానాస్పద నంబర్ నుండి వేధింపులు వస్తున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నామన్నారు

## నవీన ఆదర్శ హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు




కొడంగల్, ఆగస్టు18 (జనం సాక్షి): నవీన ఆదర్శ హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రాధాకృష్ణ వేషధారణతో సూపర్లను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డివి నరేష్ రాజ్ మాట్లాడుతూ శ్రీకృష్ణుని ప్రాముఖ్యతను విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో ఫౌండర్ డి వెంకటయ్య, ప్రిన్సిపల్ డి వి నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై రవూఫ్

మర్పల్లి ఆగస్ట్ 18 (జనంసాక్షి)
భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మర్పల్లి ఎస్సై రవూఫ్ మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటికి రాకూడదని, వాహనదారులు వాగులు దాటే ప్రయత్నం చేయకూడదని అన్నారు. గ్రామాలలో ఉన్న పాడు బడిన పాత ఇండ్లలో ఉండరాదు అన్నారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, విద్యుత్ స్తంభాన్ని తాకే ప్రయత్నం చేయరాదన్నారు. మండల ప్రజలు అత్యవసర సమయంలో 100 లేదా మర్పల్లి పోలీస్ 8712670038 కి సంప్రదించాలని అన్నారు.



## ఇబ్రహీంపట్నంలో పాపన్న గౌడ్ జయంతి

### బహుజన ధీరునికి ఘన నివాళి.. భారీ ర్యాలీతో వేడుకలు

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18 (జనం సాక్షి): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని ఇబ్రహీంపట్నంలో గౌడ కులస్తులు భారీ ర్యాలీతో ఘనంగా నిర్వహించారు. చెరువు కట్టపై నున్న పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ, బహుజన ధీరత్వానికి ప్రతీకగా, పీడిత జనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వం ఒడ్డిన మహాయోధుడని కొనియాడారు. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న తెలంగాణకు గర్వకారణమని, ఆయన పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి



రాజేంద్రనగర్,ఆగస్టు18(జనంసాక్షి) : గణేశ్ నవరాత్రి ఉత్సవాలు మొదలు కొని నిమజ్జనం వరకు ప్రశాంతంగా జరిగేందు కు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరి ంచాలని నార్సింగ్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి అన్నారు. సోమవారం నార్సింగ్ లోని ఓ ఫంక్షన్ హాల్‌లో మండపాల నిర్వాహకులు, ఉత్సవ సమితి ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా నిర్వాహ కులు నడుచుకోవాలని ప్రతి మండపం వద్ద ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చర్య లు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా చూడాలన్నారు. సీఐ మాట్లాడుతూ మండ పాల్లో నిత్యం జరిగే పూజల సందర్భంగా అనుమానిత వస్తువులు, వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు మహేందర్, మురళీధర్, మునీందర్, సరిత గోపి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## రానున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాలపై రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో సమావేశం



జవహర్ నగర్ ఆగస్టు 18 (జనంసాక్షి) : రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రానున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాచకొండ పోలీస్ కమిషనర్ , డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. వినాయక చవితి నుండి నిమజ్జనం వరకు అవసరమైన సౌకర్యాలు, భద్రతా చర్యలు, అభివృద్ధి పనులు, మండప నిర్వాహకులు పాటించాల్సిన సూచనలు, ప్రభుత్వ-సమితి మధ్య సమన్వయం వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి జనరల్ సెక్రెటరీ రావినూతల శశిధర్, సెక్రటరీ బుచ్చిరెడ్డి, సెంట్రల్ కమిటీ సభ్యులు సంజయ్ గనాటే, మురారి, ఉడుత నవీన్, గోవింద్ రాఠీ, మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ గుండ్ల రామతీర్థ, కో-కన్వీనర్ నూనె ముంతల రవీందర్ గౌడ్, కుర్ర పుణ్యరాజు, మేడ్చల్ జిల్లా అసెంబ్లీ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, రంగుల శంకర్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించండి

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు అగస్టు 18(జనంసాక్షి) : సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వైద్య అధికారులకు ఆదేశించారు.సోమవారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డియంహెచ్ఓ) లలితా దేవి ,తాండూర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ సునీతతో ఫోన్లో మాట్లాడారు. వర్షకాలంను దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలల్లో, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తాండూర్ లో డెంగ్యూ కేసుల తీవ్రత, డెంగ్యూ నివారణకు చర్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని సబ్ సెంటర్ లలో సరిపడే మెడిసిన్ అందుబాటులో ఉంచే విధంగా చూడాలన్నారు. ఏ మెడిసిన్ అందుబాటులో లేకున్నా తమ దృష్టి తీసుకురావాలని సూచించారు.

## సిఐటియులో చేరిన నందగిరి ఆంజనేయులు గౌడ్




హయత్ నగర్, ఆగస్టు 18 (జనం సాక్షి) : ఆటోనగర్ లో ది హైదరాబాద్ మెకానిక్ అండ్ టెక్నికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు నందగిరి ఆంజనేయులు గౌడ్ సిఐటియు ట్రేడ్ యూనియన్‌లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కిసరి నర్సిరెడ్డి, ఆలేటి ఎల్లయ్య సమక్షం లో కండువా కప్పి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా అంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కార్మికుల కోసం చేస్తున్న పనిని గుర్తించి, నేను కూడా కార్మికులకు వేతనాల కొరకు వారి హక్కుల కొరకు జరిగే పోరాటం లో సహకారం చేయాలని ఉద్దేశం తోటి వారి కొరకు పని చేయాలనే తపనతో తాను సిఐటియులో చేరినట్లుగా వారు ప్రకటించారు. కార్మికులకు కనీస వేతనాల అమలు కోసం నిరంతరం పోరాటం చేస్తానని కార్మికులకు వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి మాట్లాడుతూ ఆటోనగర్ లో అనేక మంది కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని, కనీస వేతనాల పరిష్కారం కోసం కార్మికులందరూ ఐక్యం పోరాటాలు చేయాలని వారి కొరకు చేసే పోరాటం లో ఆంజనేయులు ముందుండాలని వారు కోరారు. ఇటీవల కాలంలో అనేక పరిశ్రమలలో కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదని నెలకు 7000, 8000 రూపాయలు మాత్రమే వేతనాలు చెల్లిస్తూ కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని వారు పేర్కొన్నారు. దానికి వ్యతిరేకంగా కార్మిక వర్గాలు ఐక్యమై, సమస్యల పరిష్కారం కొరకు చేసే పోరాటాలు ఉధృతం చేయాలని, వారి పోరాటంలో ఆంజనేయులు కీలక భాగస్వామి అవుతాడని వారు పేర్కొన్నారు.

## చెరువులు, వాగులు కళ కళ



**శామీర్ పేట్ (జనం సాక్షి) :** గత కొన్ని రోజులుగా కూరుస్తున్న వర్షాల కారణంగా చెరువులు వాగులు పొంగి పొర్లుతున్నాయి. ముఖ్యంగా లక్ష్మాపూర్ చెరువు భారీగా అలుగులు ఎల్లడంతో ఉద్దమరి చెరువు నిండి శామీర్ పేట వాగులో కలుస్తు బోనగిరి మూసి వైపు వరద నీళ్లు ప్రవహిస్తున్నాయి. ఈ క్రమంలో మూడు చింతలపల్లి నుంచి కీసర వెళ్లే దారిలో ఉద్దమర్రి బ్రిడ్జి మీద నుంచి నీళ్లు వెళ్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా శామీర్ పేట పోలీస్ సిబంది హచ్చరికల బోర్డులు ఏర్పాటు చేసి రాకపోకలను నిలిపి వేశారు. ఈ వరద భారీగా పెరిగే అవకాశం ఉండడం తో ప్రజలు అప్రమతంగా ఉండాలని సూచించారు.

## పేద కుటుంబాలకు ఆపదలో చేయూత అందిస్తున్న సీఎం సహాయనిధి

**నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**

**నిజాంపేట్ ఆగస్టు 18( జనం సాక్షి) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ వాసులు ఎన్ . సంజీవ్ కుమార్ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు ఎం ఎన్ జె ఇంస్టిట్యూషన్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 5,00,000/-ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. ఈ మేరకు సోమవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రూ 5,00,000/- (అయిదు లక్షల రూపాయలు )- సీఎంఆర్ఎఫ్, ఎల్ ఓ సి మంజూరి పత్రాలను ఎన్ . సంజీవ్ కుమార్ కి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఇలాంటి ఆపత్కాల పరిస్థితులలో సీఎం సహాయనిధి ఎంతోమందికి ఆపన్న హస్తం అందిస్తూ సీఎం సహాయనిధి ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, రజాక్, సమీర్ ఖాన్, అమీర్, షఫీ, శంకర్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**

**తాండూరు అగస్టు 18(జనంసాక్షి):**



రామలింగేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి స్వామి వారిని వేడుకున్నారు. శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా తాండూర్ మండల్ జిన్ గుర్తి లోని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి 42వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో పరమేశ్వరుని కొలవాలన్నారు. అప్పుడే స్వామివారి అనుగ్రహం లభిస్తుందన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ పూజ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దారసింగ్, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు ఉత్తంచంద్, మాజీ ఎంపీపీ రాంలింగారెడ్డి,కరం చంద్, మోహన్ దాస్,గడ్డలి రవీందర్, మాజీ సర్పంచ్ కేశవ్ రావు, భగవాన్,జంగం శేఖర్, రఘు కిషోర్, నరేష్ గౌడ్, హశం, శ్రీనివాస్ గౌడ్, వీరేషం, ఉద్దాండాపూర్ విట్టల్,ఆలయ అర్చకులు శివకుమార్, గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఉత్సవ సమితికి రూ.51 వేల విరాళం.

**మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్.**

**తాండూరు అగస్టు 18(జనంసాక్షి)**
హిందూ ఉత్సవ కేంద్ర సమితికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి చైర్మన్,వర్త్య విఠల్ నాయక్ రూ.51వేల విరాళం అందజేశారు. సోమవారంమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ ను హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు ఉత్సవ కమిటీ సభ్యులతో కలిశారు.ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్.రూ. 51 వేలను విరాళంగా అందజేశారు.

## ఘనంగా శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామి జాతర

**బషీరాబాద్ ఆగష్టు18 (జనం సాక్షి)**
బషీరాబాద్ మండల పరిధిలో నీళ్లపల్లి గ్రామ పరిధిలో వెలసిన శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామినీ తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి,తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామి



కి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,దేవాలయం కమిటీ చైర్మన్ పట్లోళ్ళ శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్,నీళ్లపల్లి సుధాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీ.కే పెంటప్ప,మాజీ ఎంపీటీసీ బాబు నాయక్,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్తఫాకు శుభాకాంక్షల వెల్లువ

**షాబాద్, ఆగస్టు 18 (జనం సాక్షి):**
గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పదవులు అహర్నిశలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడి, ప్రజలలో మమేకమై నిలిచి ఉండే వారికి పదవులు వరిస్తాయి అని జాగృతి నాయకులు వెంక



టేశం, గూడెం చెన్నయ్య అన్నారు. సోమ వారం వారి నివాసంలో మర్యాదపూర్వకం గా కలిసి తెలంగాణ రాష్ట్ర ముస్లిం మైనారిటీ అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి ఎండి ముస్తఫాను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... సిద్ధాంతాలను నమ్మి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసే వారికి తెలంగాణ జాగృతి లో ప్రత్యేక స్థానం లభిస్తుందని అన్నారు. అలాగే ఎండి ముస్తఫా మాట్లాడుతూ... తనపై ఉన్న నమ్మకంతో అప్పగించిన పదవిని రాష్ట్ర పేద బడుగు బలహీన వర్గాల ముస్లిం మైనారిటీ అభ్యున్నతికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురునానక్ విశ్వవిద్యాలయంలో ఘనంగా ఓరియంటేషన్ డే కార్యక్రమం

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18 (జనం సాక్షి):**
గురునానక్ విశ్వవిద్యాలయం 2025-26 విద్యా సంవత్సరం కోసం కొత్త బ్యాచ్ ఇంజనీరింగ్ విద్యార్థులను స్వాగతించేందుకు ఇబ్రహీంపట్నంలో ఓరియంటేషన్ డేను ఘనంగా నిర్వహించింది. బి.టెక్ కోర్సులైన సీఎస్ఈ, ఏఐఎంఎల్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ, ఈసీఈతో పాటు ఇంటెల్లిపాట్‌తో ఏఐఎంఎల్, ఎస్ఏపీతో సీఎస్ఈ, ఐబీఎంతో ఏఐఎంఎల్ మరియు సీఎస్ఈ వంటి పరిశ్రమ సహకార కార్యక్రమాలను విశ్వవిద్యాలయం అందిస్తోంది. ఈ కార్యక్రమానికి ఎస్ఏపీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంతీయ ఉపాధ్యక్షుడు శ్రీ గిరీష్ బంట్వాల్ ముఖ్య అతిథిగా హాజరై, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, ఆవిష్కరణల పాత్రపై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. దేశంలో 70%, ప్రపంచవ్యాప్తంగా 77% ఆర్థిక లావాదేవీలు ఎస్ఏపీ ద్వారా జరుగుతున్నాయని, ఈ కారణంగా ఎస్ఏపీ, నోబెల్ క్యూ సంస్థలతో కలిసి గురునానక్ విశ్వవిద్యాలయం ఎస్ఏపీ-ఇంటిగ్రేటెడ్ బి.టెక్ కోర్సును ప్రారంభించిందని తెలిపారు. ఈ కోర్సు బెంగళూరులోని ఎస్ఏపీ ల్యాబ్‌లతో అనుసంధానించబడి, ఎమ్మెన్సీలలో ప్లేస్‌మెంట్లకు ప్రత్యక్ష మార్గం అందిస్తుందని ఆయన వివరించారు.
వైస్-ఛాన్సలర్, గురునానక్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హెచ్.ఎస్. సైని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా



పాఠ్యాంశాలను రూపొందించామని, విద్యార్థులకు తాజా జ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాలు, సాంకేతిక ధోరణులను అందిస్తామని తెలిపారు. పరిశ్రమ నిపుణులతో సహకారంతో, విద్య-పరిశ్రమ మధ్య అంతరాన్ని తగ్గించి, పోటీ ఉద్యోగ మార్కెట్‌లో విజయానికి విద్యార్థులను సన్నద్ధం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రెక్టర్ డాక్టర్ సి. కలైయరసన్, రిజిస్ట్రార్ డాక్టర్ విశాల్ వాలియా, ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ డైరెక్టర్ డాక్టర్ హరీష్ కుంద్రా, ప్లానింగ్ అండ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ పి. పార్థసారథి, ఇతర డైరెక్టర్లు పాల్గొన్నారు. డీన్ ఆర్ అండ్ డీ డాక్టర్ మహేంద్రన్ వందన సమర్పణ చేశారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 18 (జనం సాక్షి) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సోమవారం తన నివాస



కార్యాలయంలో ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆసిఫా బేగం, శంకర్, లక్ష్మణ్ నాయక్ ల తో పాటు పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ పథకము పేద ప్రజలకు కొండంత అండగా నిలుస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడుతుందని తెలిపారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లాభాపేక్ష రహిత సేవలతో సామాన్యుల ఆరోగ్య ఆలయం

**కూకట్పల్లి, ఆగస్టు 18 (జనం సాక్షి):** కూకట్పల్లిలోని రాందేవ్ రావ్ ఆసుపత్రి లాభాపేక్ష రహిత సేవా సంస్థగా సామాన్యులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. 2002లో శివానంద పునరుద్ధార హోమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థాపించబడిన ఈ ఆసుపత్రి, హైదరాబాద్ తొలి మహిళా మేయర్ రాణి కుముధినీ దేవి తన భర్త రాజా రాందేవ్ రావు స్మారకార్థం నిర్మించారు. “లాభం కాదు, సేవే ధ్యేయం” అనే సిద్ధాంతంతో, మధ్యతరగతి, బడుగు వర్గాలకు అందుబాటు ధరల్లో వైద్యం అందిస్తోంది.
1958లో కుష్టు రోగుల సేవ కోసం శివానంద పునరుద్ధార హోమ్‌గా ప్రారంభమైన ఈ సంస్థ, 2002లో రాందేవ్ రావ్ ఆసుపత్రిగా రూపాంతరం చెందింది. సాధారణ వైద్యం, శస్త్రచికిత్స, ఎముకల వైద్యం, కంటి వైద్యం, ప్రసూతి, స్త్రీరోగ విభాగం, దంత వైద్యం, అత్యవసర సేవలతో పాటు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ వేలాది మందికి సహాయం చేస్తోంది. NABH గుర్తింపు పొందిన ఈ ఆసుపత్రి, కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయి సౌకర్యాలను కలిగి ఉంటూనే, సేవా ధోరణితో రోగులకు విశ్వసనీయతను అందిస్తోంది. రాందేవ్ రావ్ ఆసుపత్రి కూకట్పల్లి ప్రాంతంలో వైద్య సేవలకు నమ్మకమైన చిరునామాగా నిలిచింది. ఇక్కడ అందించే విశ్వసనీయ, సేవాభావ ధోరణి కారణంగా రోగులు కార్పొరేట్ ఆసుపత్రుల కంటే ఈ ఆసుపత్రినే ఎంచుకుంటున్నారు.

## రాందేవ్ రావు ఆసుపత్రిలో ఉచిత మహా వైద్య శిబిరం

**3 వేల మందికి రూ.20 వేల విలువైన సేవలు**

కూకట్‌పల్లి, ఆగస్టు 18 (జనం సాక్షి): హైదరాబాద్ రెడ్‌క్రాస్ సొసైటీ మరియు వికలాంగుల ఫౌండేషన్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలోని రాందేవ్ రావు ఆసుపత్రిలో ఉచిత మహా శస్త్రచికిత్స మరియు వైద్య శిబిరం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ జిష్ణు దేవ్ వర్మ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేక అతిథిగా అనుసూయిత జాతుల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, మైనారిటీల సంక్షేమం, వికలాంగుల శక్తివంతం, వృద్ధులు మరియు లింగ మార్పు పొందిన వ్యక్తుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు.